కాంగ్రెస్ సర్కార్‌వి మాయ మాటలు.. 420 హామీలతో... సీఎం రేవంత్ రెడ్డి ఎన్ని రోజులు మోసం చేస్తావ్

బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి

కేటీఆర్‌ను విమర్శించే స్థాయి మంత్రి కోమటి రెడ్డికి లేదు.

గురుకులాలలోని పేద విద్యార్థుల ఉసురు పోసుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి..

స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ సర్కారుకు ప్రజలే బుద్ధి చెబుతారు..

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు 420 హామీలు ఇచ్చి.. 420 రోజులు దాటిందని అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను ఎన్ని రోజులు మోసం చేయలేరని బిఆర్ ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తాజ్పూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి అబద్ధపు హామీలపై విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ ను విమర్శించే హక్కు కోమటిరెడ్డి కి లేదని ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకువచ్చిన వైయస్ రాజశేఖర్ రెడ్డి ని జనాలు ఇప్పటికి గుర్తు పెట్టుకున్నారని తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రైతుల గోస చూసి రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చిన తెలంగాణ గాంధీ తెలంగాణ బాపుగా జనాలు గుర్తుపెట్టుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారం చేపట్టిఏడాది గడుస్తున్నా అరు గ్యారంటీ లని అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని భూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితులో లేరన్నారు. కొన్ని రోజులు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలని కొన్ని రోజులు హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తూ ప్రజలకు ఇస్తానన్న హామీలను పక్కన పెట్టి ప్రజలను మభ్యపెడుతూ రేవంత్ సర్కార్ కాలం గడుపుతు%శీ%దని దుయ్య బట్టారు.ఒకటో తారీఖున జీతాలు లేవని పంద్రాగస్టున పంటరుణం మాఫీకాలేదని ఇద్దేవా చేశారు. గురుకులాలలో పేద విద్యార్థులు చస్తున్నా పట్టించుకోవడంలేదని వారి ఉసురు రేవంత్ సర్కారుకు ముడుతుందన్నారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ సర్కార్ కు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్,సింగిల్ విండో చైర్మన్ నోముల పరమేశ్వర రెడ్డి, జిల్లా నాయకులు కుతాడి సురేష్,వళ్లపు విజయ్,బతక అశోక్,బొమ్మారపు బాలరాజు,పండుగ కిరణ్,దాండబోయిన బాలరాజు,గంజి సందీప్ కుమార్,గాజుల నవీన్,%ంఎ% యాకూబ్,షరీఫ్,మోతే మనోహర్,భాషీర్,లక్ష్మణ్, నరసింహ,పల్లేపాటి కొండల్, సామల చంద్ర మోహన్,నాగారం నరేష్,మిర్యల శేషు,సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే అనవసరపు ఆరోపణలు

బడుగు వర్గాల యువకుడు రాజకీయాల్లో ఉండకూడదా..?

నిరాదరమైన ఆరోపణలు చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు ఉంటాయి..!

కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ కార్పొరేషన్ 13వ డివిజన్ ఇంచార్జ్ జెన్న రాజు..!

వాయిస్ టుడే న్యూస్, జనవరి 29 బోడుప్పల్ : నిరుపేద కుటుంబంలో పుట్టి రెక్కలు ముక్కలు చేసుకోని కుటుంబ సభ్యుల మద్దతుతో రాజకీయాల్లోకి వచ్చి ఆటు రాజకీయాల్లో ఇటు వ్యాపారంలో ఎదుగుతున్న తనపై కొందరు వ్యక్తులు నిరాదరామైన ఆరోపణలు చేస్తూ తనతో పాటు, తన కుటుంబ సభ్యులను మానసిక క్షోభకు గురి చేస్తూ తనను ఇబ్బందుల పాల్జేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ కార్పొరేషన్ 13 వ డివిజన్ ఇంచార్జ్ జెన్న రాజు అన్నారు.గురువారం నాడు దేవేందర్ నగర్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కాలనీ వాసులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేఖరుల తో బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ లోని రిక్షపుల్లర్ కాలనీలో తన తండ్రి రిక్ష కార్మికుడిగా,నా తల్లి పలు ఇండ్లలో పని చేసి మమ్మల్ని ఈ స్థాయికి తీసుకువచ్చారని నేను చదువు పూర్తి కాగానే ప్రయివేటు ఉద్యోగం చేసుకుంటూ కుటుంబ సభ్యుల సహకారంతో చిన్నపాటి వ్యాపారం మొదలు పెట్టి ప్రజా సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. అయితే 2020 సంవత్సరంలో వచ్చిన కార్పొరేషన్ ఎన్నికలలో తనను పోటీ చేయకుండా అడ్డుకున్నారని అయిన పార్టీ సూచించిన అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసి గెలిపించానని అన్నారు.అప్పటి నుండే తన రాజకీయ ఎదుగుదలను అడ్డుకోవడానికి తనపై తప్పుడు కేసులు పెట్టించి తనను ఇబ్బందుల పాలు చేశారని వాపోయాడు. నేను ఉన్న లేకున్నా మా కాలనీలో జరిగే ప్రతి అంశాన్ని తనకు ఆపాదిస్తూ తనపై లేని పోని ఆరోపణలు చేస్తూ తనను తన కుటుంబాన్ని అప్రతిష్టకు గురి చేస్తున్నారని అన్నారు.తనపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కొంతమంది బోడుప్పల్ పెద్దమనుషులు నోరు తెరిస్తే బతుకువచ్చినోళ్ళు అని మా ఇండ్ల దగ్గరికి వచ్చి దాడులు చేస్తున్నారు.బూతులు తిడుతున్నారు. అంటే బ్రతికి వచ్చిన వాళ్ళు రాజకీయం చేయొద్దా నా యువసేన మిత్రులను తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది చేస్తున్నారు. కొంతమంది పత్రిక మిత్రులు నాపై తప్పుడు రాతలు రాస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో నా భవిష్యత్తు లేకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఇక్కడ గొడవ జరిగిన కొంతమంది నా పేరుతో మీడియా ముందల నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఇక్కడ గొడవలు జరగడానికి కారణం బోడుప్పల్ కొంతమంది పెద్ద మనుషులు సృష్టిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు దేవేందర్ నగర్ కాలనీ అధ్యక్షులు దుప్పల్లి భగవంతు, మాల్ద కృష్ణ, జోగు సుధాకర్, మొగిలిపాక శంకర్, కాటం స్వామి, బైరు మధు, కర్ర బీరప్ప, స్థానిక శశి కుమార్, మురళి గౌడ్, ఏనుగు శ్రీశైలం, జన్న ధర్మయ్య, నకిర్త సోమేశ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట మండలంలో జాతిపిత మహాత్మా గాంధీజీ వర్ధంతి

మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలాని నిర్ణయం

ప్రపంచంలో దాదాపు 100కు పైగా దేశాలకు పరాయి పాలన నుంచి విముక్తి పొందడానికి ఆయనే మార్గదర్శి

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట జనవరి 30 : జాతిపిత మహాత్మా గాంధీజీకి 78వ వర్ధంతి కార్యక్రమాలను ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాలలో వివిధ పార్టీల నాయకులు గురువారం నిర్వహించారు. మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి స్థానిక ఆర్యవైశ్య సంఘం , అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వేరువేరుగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం, శిథిలవస్థకు చేరడం వల్ల నూతనంగా గాంధీ విగ్రహాన్ని దాతల ఆర్థిక సహాయంతో అందరి నిర్ణయంతో ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు నిర్ణయించారు. దీనిని వివిధ పార్టీల నాయకులు ఆమోదించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మాజీ వార్డు సభ్యులు పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం రాములు, బండారి బాల్ రెడ్డి, దిశా తెలుగు దినపత్రిక విలేకరి ఒగ్గు బాలరాజు యాదవ్ లు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీజీని 1948 వ సంవత్సరం జనవరి 30వ తేదీన ఒక అగంతకుని చేతిలో అమరులు అయ్యారని చనిపోయే వరకు ఆయన సత్యా అహింసా మార్గాలనే నమ్ముకొని, భారతదేశాన్ని లౌకిక రాజ్యాంగానూ, ప్రజాస్వామ్య దేశంగాను యావత్ ప్రపంచానికి ఒక మార్గదర్శకాలు నిలిచారని వారు అన్నారు. సత్యాగ్రహం అనే ఆయుధాన్ని ఇచ్చి ప్రపంచంలో దాదాపు 100కు పైగా దేశాలకు పరాయి పాలన నుంచి విముక్తి పొందడానికి ఆయన మార్గదర్శిగా నిలిచారన్నారు.

అలాంటి బాపూజీని తలుచుకుంటూ ఈరోజు మహాత్మా గాంధీ వర్ధంతి జరుపుకోవడం జరిగిందన్నారు. మహాత్మా గాంధీజీ నాయకత్వంలో ఆంగ్లేయులను తరిమివేయడం వల్లే భారతదేశానికి స్వతంత్రం వచ్చి స్వేచ్ఛగా బ్రతుకుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు బొమ్మకంటి రవీందర్ గుప్తా ఆధ్వర్యంలో బొమ్మకంటి రాజయ్య గుప్తా గంప నాగేంద్రం గుప్తా, తోట బాలయ్య గుప్తా, బచ్చు ఆంజనేయులు గుప్తా, ఆర్ఎంపి వైద్యులు వనం ఎల్లయ్య, శ్యామ రాజు, తాడ ప్రభాకర్ రెడ్డి, సందుపట్ల రామ్ రెడ్డి, గర్రెపల్లి అశోక్ గుప్తా, కొత్త చెన్నయ్య, జవ్వాజీ రామస్వామి పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా నాయకులు పందిర్ల లింగంగౌడ్, వంగ గిరిధర్ రెడ్డి, ఎ ఏం సి వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి, డైరెక్టర్ మెండే శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట బుచ్చా గౌడ్, అంతర్పులా గోపాల్ గోపాల్ కనుక రాజు, గంట వెంకటేష్ గౌడ్, పుల్లయ్య గారి తిరుపతి గౌడ్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు నవాబ్, సోషల్ మీడియా ప్రతినిధి బీపేట రాజ్ కుమార్ తదితరులు పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

బిఆర్ఎస్ కార్యాలయంలో బి ఆర్ ఎస్ పార్టీ జెడ్పిటిసి కార్యాలయంలో గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు, మండల పార్టీ అధ్యక్షులు వరస కృష్ణ హారి, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ఎఎంసి మాజీ అధ్యక్షులు అందే సుభాష్ గుల్లపల్లి నరసింహారెడ్డి, తదితరులు పాల్గొని గాంధీజీకి నివాళులర్పించారు.

కౌమార దశ నుండే విలువలతో కూడిన విద్యను అందించాలి

క్రీడా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ప్రోత్సహించాలి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: పాఠశాల విద్యార్థులకు కౌమార దశ నుండే విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా కుటుంబ సభ్యుల మధ్య అనుసంధానం పెరిగి కుటుంబ వ్యవస్థ బలోపేతం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. సంస్కార వికాస శిక్షణ, పేరెంట్స్ అండ్ గ్రాండ్ పేరెంట్స్ దినోత్సవ సందర్భంగా గురువారం ఓరుగల్లు గ్రామర్ ప్లాటినం కౌన్సిల్ విద్యారణ్యపురి వారిచే ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు విద్యతో పాటు, సృజనాత్మక విద్యను అభ్యసించడం ద్వారా సృజనాత్మక శక్తి పెంపొందించడం జరుగుతుందని అన్నారు. కౌమార దశ నుండే విలువలతో కూడిన విద్య సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా, వయోవృద్ధుల సంరక్షణ విద్యార్థులను, సన్మార్గంలో ప్రేరేపించడం ద్వారా కుటుంబ వ్యవస్థ బలోపేతం చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు వారి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు క్రీడా కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తద్వారా వారికి మానసిక ఉల్లాసంతో పాటు దేహదారఢ్యం పెంపొందుతుందని అన్నారు. తరచూ తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించడం ద్వారా కుటుంబ వ్యవస్థ వల్ల ప్రయోజనాలు తెలియజేయడం, విద్యార్థుల మనోభావాలను అర్థం చేసుకొని వారికి అర్థమయ్యే రీతిలో తెలియచేయడం జరుగుతుందని పిల్లలు ఆ నెలలో చేసిన మంచి పనులు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఎంతైనా అవసరమని అన్నారు. విద్యార్థుల మనోభావాలను ఉపాధ్యాయులకు తెలియజేయడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. గత సంవత్సరం ఎస్ఎస్సి విద్యార్థులు మంచి మార్కులతో 100శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని, అదేవిధంగా ఈ సంవత్సరం విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణతో పాటు ఉన్నత విద్యను అభ్యసించేందుకు వారి అభిష్టం మేరకు ఆయా రంగాల్లో శిక్షణ పొంది ఉండాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, నోట్ బుక్స్ జిల్లా కలెక్టర్ అందజేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న బోజనంను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా వెల్ఫేర్ అధికారి జయంతి, సీఎంవో సుదర్శన్ రెడ్డి, ఎన్జీవో రామదాస్, కే. దామోదర్, యుగంధర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య కొంపల్లి -5బ్రాంచ్‌లో మహాత్మా గాంధీ వర్ధంతి

-78వ వర్ధంతి సందర్భంగా నివాళులు

- శ్రీ చైతన్య పాఠశాల కొంపల్లి-5 బ్రాంచ్ లో

స్వాతంత్ర సమరయోధుడు మన దేశ జాతిపిత మహాత్మా గాంధీ అని శ్రీ చైతన్య పాఠశాల -5 బ్రాంచ్ ప్రిన్సిపల్ సాయి కృష్ణ కొనియాడారు. మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గురువారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసా అనే ఆయుధంతో బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి 1948 జనవరి 30వ తేదీన అమరులయ్యారని, ఆయన జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు వివరించి ఆయన బోధనలు మనమందరం అనుసరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి జోన్ ఏజీఎం జీవీ రమణ రావు , ఆర్ ఐ చక్రి ,పాఠశాల ప్రిన్సిపల్ సాయి కృష్ణ ,హాస్టల్ ప్రిన్సిపాల్ చందు,డీన్ గోవింద్,ఐపీఎల్ ఇన్చార్జి శ్రవణ్, అసోసియేట్ డీన్ సంపత్,ఐకాన్ ఇన్చార్జి శివానంద్,సి బ్యాచ్ ఇన్చార్జి రణదీప్,ప్రాథమిక విభాగం అధికారిణి వాసవి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలని గాంధి విగ్రహానికి వినతి పత్రం అందజేత

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట జనవరి 30 : ప్రజాపాలన పేరుకే పరితమైందని, ఏ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందడం లేదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు ఎల్లారెడ్డి పేటలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు వెంటనే అమలు చేయాలని. అలాగే ఆరు గ్యారెంటీలో ఏ ఒక పథకం సంపూర్ణంగా అమలు చేయలేదని అన్నారు. అలాగే రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా రైతులని ఇబ్బంది చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలనను ప్రజలందరూ గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు అందే సుభాష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.